## క్లుప్తంగా

### ఎల్లమ్మ పట్నాల్లో ఎమ్మెల్యే



పట్నాల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల: పండుగలు సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పడుతాయని, అందరిని ఏక తాటి పైకి తీసుకువచ్చి, ఐక్యతను పెంపొందిస్తాయని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని నూకపల్లిలో జరుగుతున్న ఎల్లమ్మ పట్నాలకు మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై మాట్లాడారు. ఆచారాలు, సంప్రదాయాలు జీవన విధానంలో భాగమయ్యాయన్నారు. కార్యక్రమంలో ఆనందరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, దారం ఆదిరెడ్డి, ముత్యం శంకర్, శనిగరపు తిరుపతి, మ్యాక లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

### సాగులో మెలకువలపై శాస్త్రవేత్తల సలహాలు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అధికారులు,రైతులు

బుగ్గారం: పంటల సాగులో రైతులు పాటించాల్సిన పలు రకాల యాజమాన్య పద్ధతులపై పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు,సూచనలు అందించారు. మండలంలోని యశ్వంతరావుపేటలో పలువురు రైతులతో మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పంటమార్పిడి పద్ధతులు,పురుగు మందుల,ఎరువుల వాడకం,తెగుళ్ల నివారణ వంటి అంశాలు, సమగ్ర సలహాలు అందించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తులు ఎన్.బలరాం, బి.శ్రీలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి అక్షిత,ఏఈవోలు శ్రీనివాస్,నవీద్, రైతులు పాల్గొన్నారు.

### తల్లిదండ్రులకు చిన్నారుల పాద సేవ



పాదాలు కడుగుతున్న చిన్నారులు

మెట్‌పల్లి: పట్టణంలోని సత్యసాయి సేవా సమితిలో మంగళవారం పుట్టపర్తి సాయిబాబా తల్లి ఈశ్వరాంబ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు చిన్నారుల సామూహిక పాద సేవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పలువురు పాల్గొని తమ తల్లిదండ్రుల పాదాలను కడిగారు. అనంతరం పలువురు మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు విలువలను కూడా నేర్పినప్పుడే వారి మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ర్యాగల్ల వెలయేశ్వర్, బాల వికాశ్ జిల్లా ఇన్‌చార్జి వాసాల శరత్‌చంద్ర, హర్షిణి, లక్ష్మణ్‌గౌడ్, లింబాద్రి, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

### 'సీఎం వ్యాఖ్యలు సరికావు'

జగిత్యాల: ఉద్యోగులపై సీఎం వ్యాఖ్యలు అక్షేపనీయమని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ అన్నారు. మంగళవారం నిర్వహించిన ఎస్టీయూ అత్యవసర సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగులు కూడా ప్రజా సంక్షేమంలో కూడా భాగమేనన్నారు. ఉద్యోగుల జీపీఎఫ్, టీఎస్‌జీఎల్‌ఐలలో దాచిపెట్టుకున్న సొమ్మును ప్రభుత్వం ఇవ్వకుండా పెండింగ్‌లో ఉంచడం, 30 ఏళ్లకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా సేలవలందించి రిటైర్డ్ అయినప్పటికీ బెనిఫిట్స్ సైతం పెండింగ్‌లో ఉండటం బాధాకరమన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్, ప్రభాకర్, రమేశ్, రాజేందర్, గంగాధర్, రాజేశ్ పాల్గొన్నారు.

### విద్యార్థులు అవకాశాలు అందిపుచ్చుకోవాలి



సెలబ్రేషన్స్‌లో పాల్గొన్న విద్యార్థులు

జగిత్యాల: విద్యార్థులు అవకాశాలు అందిపుచ్చుకోవాలని రామకృష్ణ కళాశాల కరస్పాండెంట్ రామకృష్ణ అన్నారు. మంగళవారం కళాశాలలో బీకాం విద్యార్థుల వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని ముందుకెళ్లాలన్నారు. అనంతరం విద్యార్థులు స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్ నరేశ్, రాజేందర్ పాల్గొన్నారు.

# ప్రైవేట్‌కు దీటుగా.. ఉత్తమ బోధన

- మెరుగైన ఫలితాలకు కేరాఫ్ సారంగాపూర్ జూనియర్ కాలేజీ
- ఇటీవల ఫలితాల్లో జిల్లాలో 2, రాష్ట్రంలో 5వ స్థానం
- ఏటా పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య

సారంగాపూర్: ఇంటర్ ఫలితాల్లో సారంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సత్తా చాటుతోంది. కళాశాల అడ్మిషన్లు తీసుకోవాలని ఇటీవల పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను, వారి తల్లితండ్రులను అధ్యాపకులు కలిసి కోరుతున్నారు. పదో తరగతి పరీక్షలు ప్రారంభం కాక ముందే మండలంలోని ఆయా పాఠశాలలకు వెళ్లిన అధ్యాపకులు కళాశాల సాధిస్తున్న ఫలితాలపై వివరిస్తూ వచ్చారు. ఇటీవల పదో తరగతి ఫలితాలు రావడంతో గ్రామాల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కలుస్తూ అడ్మిషన్లు తీసుకోవాలని కోరుతున్నారు.

**2008–2009లో కళాశాల స్థాపన..**

సారంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 2008–2009 అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మంత్రులు జీవన్‌రెడ్డి, రత్నాకర్ రావు కృషితో కళాశాలను స్థాపించారు. ఏటా మంచి ఫలితాలు సాధించడంతో ప్రతీ సంవత్సరం కళాశాలలో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. కళాశాలకు ఆయా గ్రామాల నుంచి విద్యార్థులు చేరుకోవడానికి విద్యార్థులకు ప్రిన్సిపాల్, అధ్యాపకులు దగ్గరుండి పాస్‌లు ఇప్పించడం, వారం వారం స్లిప్ టెస్టులు, ప్రతి నెలా పరీక్షలు, వార్షిక పరీక్షల వరకు విద్యార్థులకు మంచి ప్రణాళికతో ఉత్తమ బోధన చేస్తూ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. ఆధునిక హంగులతో కళాశాలకు పక్కా భవనంతో పాటు, లైబ్రరీ, ల్యాబ్, అన్ని సబ్జెక్టులకు నిష్ణాతులైన అధ్యాపకులు, ఇతర సిబ్బంది ఉండి కళాశాల క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తోంది. ఇంటర్‌లో సీఈసీ, ఎంపీసీ, బైపీసీ విభాగాలు ఉన్నాయి.



అడ్మిషన్లు తీసుకోవాలని ప్రచారం చేస్తున్న అధ్యాపకులు

**ఐదేళ్లుగా కళాశాల ఫలితాలు**

| సంవత్సరం | ఫలితం |
|---|---|
| 2020–21 | 100 శాతం |
| 2021–22 | 99 శాతం |
| 2022–23 | 90 శాతం |
| 2023=24 | 98 శాతం |
| 2024–25 | 88 శాతం |

**ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రచారం**

సారంగాపూర్ కళాశాల అధ్యాపకులు ప్రైవేట్ కళాశాలలు, కార్పొరేట్ స్థాయిలో ప్రచారం చేస్తే వాటికీ దీటుగా గ్రామాల్లోకి ఉదయం 7 గంటల వరకు చేరుకుని తాము సొంతంగా ముద్రించిన కరపత్రాలను విద్యార్థుల తల్లితండ్రులకు అందజేస్తున్నారు. కరపత్రాల్లో కళాశాల సాధించిన ఫలితాలు, కళాశాలలో ఇంటర్ చదివి ప్రభుత్వ ఉద్యోగాలు, సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉద్యోగాలు పొందిన వారి వివరాలను తల్లితండ్రులకు వివరిస్తూ అడ్మిషన్లు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. కళాశాల ఆధ్వర్యంలో బ్యానర్లను తయారు చేసి గ్రామాల్లో ర్యాలీ తీస్తూ విద్యార్థులను ఆకర్షిస్తున్నారు.



కళాశాల ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రం

**అధ్యాపకులు సహకారం గొప్పది**



అధ్యాపకులు ఎప్పటికప్పుడు అన్ని సబ్జెక్టుల్లో మాపై శ్రద్ధపెట్టి చదివించారు. తాము ఇంటి వద్ద సైతం చదువుతున్నామా లేదా అన్న విషయంపై మా తల్లితండ్రులను ఫోన్‌లో అడిగి తెలుసుకునేవారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించడంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు కృషి గొప్పది.
– దొనకొండ స్పందన, కళాశాల టాపర్

**అందరి కృషి, సహకారంతో ఉత్తమ ఫలితాలు**



అధ్యాపకులు ఎప్పటికప్పుడు విద్యార్థులను దగ్గరుండి బోధించిన దానిని ఏ మేరకు నేర్చుకున్నారో అన్నదానిపై తెలుసుకుంటూ ముందుకు వెళ్లారు. విద్యార్థులు కూడా కష్టపడడం, ప్రత్యేకంగా ఉన్నతాధికారుల సహకారంతో మంచి ఫలితాలను సాధించగలిగాం.
– రమేష్‌బాబు, ప్రిన్సిపాల్, సారంగాపూర్ జూనియర్ కళాశాల

## అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలి

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల:నాణ్యతతో కూడిన పనులను చేపట్టాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని ఒకటో వార్డులో చేపడుతున్న సీసీరోడ్డు పనులను మంగళవారం పరిశీలించి మాట్లాడారు. నాణ్యతతో కూడిన సీసీరోడ్లను ఏర్పాటు చేయాలని, క్వాలిటీ లేకపోతే చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, మాజీ కౌన్సిలర్ అనిల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేను కలిసిన నేషనల్ హైవే ఇంజనీర్**

జగిత్యాలరూరల్: నేషనల్ హైవే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఇటీవల నియామకమైన గులాబ్‌సింగ్ మంగళవారం సాయంత్రం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

**ఎల్లమ్మతల్లి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు**

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం ధర్మారం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు నారాయణగౌడ్, సతీశ్, నరేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గుట్రాజ్‌పల్లి మాజీ సర్పంచ్ బాలముకుందంపై మంగళవారం ఓ వ్యక్తి దాడిచేయగా ఎమ్మెల్యే ఆయనను ఆస్పత్రిలో పరామర్శించారు. హబ్సీపూర్ గ్రామానికి చెందిన రామడుగు మనోహర్ ఇటీవల నిర్వహించిన ఆర్మీ ఉద్యోగం అగ్నివీర్‌కు ఎంపిక కాగా, ఎమ్మెల్యే అభినందించారు.



అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

## ఉమ్మడి మేడిపల్లిలో ప్రభుత్వ విప్ పర్యటన



లబ్ధిదారురాలు ఇంట్లో భోజనం చేస్తున్న విప్

మేడిపల్లి: ఉమ్మడి మేడిపల్లి మండలంలో వేములవాడ ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం పర్యటించారు. గోవిందారంలో జైబాపు, జైభీం, జై సంవిదాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మన్నెగూడెంలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొని భీమారంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. మేడిపలిలో భార్గవి ఇంట్లో సన్న బియ్యంతో భోజనం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏనుగు రమేశ్‌రెడ్డి, సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, చేపూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించాలి

మల్లాపూర్: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత 16 నెలలుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావుఅన్నారు. మంగళవారం మల్లాపూర్ మండలంలోని సాతారం, గుండంపల్లి గ్రామాల్లో 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పాదయాత్ర చేపట్టారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కార్యకర్తల పోరాట ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత, వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, డైరెక్టర్ నూతిపెల్లి రాజం, నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



సాతారంలో మాట్లాడుతున్న కృష్ణారావు

## ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



ధర్మపురిలో ఉత్సవాల్లో మాజీ మంత్రి కొప్పుల

ధర్మపురి: ధర్మపురిలోని నాగమయ్య ఆలయంలో మంగళవారం నూతన విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మూడు రోజుల పాటు విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కొరిడె శేఖర్ తెలిపారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి



బడిబాట ర్యాలీలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు

కథలాపూర్: విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పలువురు నాయకులు, ఉపాధ్యాయులు కోరారు. మండలంలోని అంబారిపేటలో మంగళవారం ముందస్తుగా బడిబాట నిర్వహించారు. నాయకులు, ఉపాధ్యాయులు, మహిళలు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు ఉన్నాయని, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి ఆర్థికంగా నష్టపోవద్దన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు గోపు శ్రీనివాస్, విద్యాసాగర్‌రావు, నాయకులు జువ్వాజి రవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు

బుగ్గారం: పదో తరగతి పరీక్షా ఫలితాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్‌కు దీటుగా ఫలితాలు సాధించారని మండల విద్యాధికారి ఎస్.వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ లో పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మంగళవారం అభినందించారు. విద్యార్థులకు జ్ఞాపికలు,సర్టిఫికెట్లు అందజేశారు. 12 మంది విద్యార్థులకు 500 లకు పైగా మార్కులు రావడం గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

**జూనియర్ కళాశాల అధ్యాపకుల ప్రచారం**

సారంగాపూర్: మండలంలోని పెంబట్ల, కోనాపూర్ గ్రామాల్లో మంగళవారం సారంగాపూర్ జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రచారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ వై. రమేశ్‌బాబు ఆధ్వర్యంలో అధ్యాపకులు ఇటీవల పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులను కలుస్తూ సారంగాపూర్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని కోరారు. విద్యార్థుల నుంచి మంచి స్పందన వస్తుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

కోరుట్ల/కోరుట్ల రూరల్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, సీనియర్ నాయకుడు చీటి వెంకట్రావు,బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి బల్దియాకు రూ1.5 కోట్లు మంజూరు



సిబ్బందిని అభినందిస్తున్న జువ్వాడి నర్సింగరావు

మెట్‌పల్లి: ఆస్తి పన్ను వసూళ్లలో ముందున్న మెట్‌పల్లి మున్సిపాలిటీకి ప్రభుత్వం రూ.1.50కోట్ల ప్రోత్సాహక నిధులను మంజూరు చేసిందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం కమిషనర్ మోహన్‌తో పాటు ఇతర సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిబ్బంది సమిష్టిగా పని చేసి 90శాతం మేర ఆస్తి పన్నును వసూలు చేసి ప్రభుత్వం నుంచి అవార్డు పొందడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు జెట్టి లింగం,పలువురు నాయకులు పాల్గొన్నారు.



కథలాపూర్: మండలంలోని పెగ్గెర్ల గ్రామశివారులో వరదకాలువ వంతెన, తారు రోడ్డు కలిసే చోట ఇసుక పేరుకుపోయి ప్రమాదకరంగా మారిందని గ్రామస్తులు తెలిపారు. బైక్‌లపై వెళ్లేవారు అదుపుతప్పి పడిపోతున్నారని, అధికారులు స్పందించి వంతెన వద్ద పేరుకుపోయిన ఇసుకను తొలగించి చదును చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రాజశేఖర్,ఎంపీవో- కథలాపూర్, సెల్ నం.: 9640807073

**వాట్సాప్ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



ధాన్యం పరిశీలిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ గోపిక

వెల్గటూర్ : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే నతీమణి కాంతకుమారి తెలిపారు. సోమవారం రాత్రి కురిసిన అకాలవర్షానికి మండల వ్యాప్తంగా తడిచిన ధాన్యాన్ని మంగళవారం ఏఎంసీ చైర్ పర్సన్ గోపిక, తహసీల్దార్ శేఖర్‌తో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచనల మేరకు మండలం లోని పాశిగామ, మొక్కట్రావుపేట, ముత్తునూర్, రాంనూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని వసతులు సమకూర్చాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ గోళ్ల తిరుపతి, ప్రవీణ్, సందీప్‌రెడ్డి, బొప్పు తిరుపతి రైతులు పాల్గొన్నారు.

## బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా కుర్మ మల్లారెడ్డి

రాయికల్: బీజేపీ రాయికల్ పట్టణ అధ్యక్షుడిగా కుర్మ మల్లారెడ్డిని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు.

**బుగ్గారం అధ్యక్షుడిగా శ్రీధర్**

బుగ్గారం: బీజేపీ మండల అధ్యక్షుడిగా యశ్వంతరావుపేట గ్రామానికి చెందిన మెడవేణి శ్రీధర్ రెండోసారి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లాశాఖ నాయకులు నియామక పత్రం అందించారు.

**సారంగాపూర్ అధ్యక్షుడిగా జగదీశ్**

సారంగాపూర్: బీజేపీ సారంగాపూర్ మండల అధ్యక్షుడిగా పోచంపేట గ్రామానికి చెందిన రెంటం జగదీశ్‌ను నియమిస్తూ జిల్లా శాఖ అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి చొరవ చూపిన జిల్లా అధ్యక్షుడికి, ఇతర నాయకులకు, పార్టీ కార్యకర్తలకు జగదీశ్ కృతజ్ఞతలు తెలిపారు.

**బీజేపీ మండల అధ్యక్షుని పదవికి రాజీనామా**

రాయికల్: రాయికల్ మండల బీజేపీ అధ్యక్షుడు అన్నవేని వేణు తన పదవికి మంగళవారం రాజీనామా చేశారు. తనకు ఆరోగ్యం సరిగా ఉండటం లేదని, దీంతో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనక న్యాయం చేయలేకపోతున్నానని, క్రియాశీల సభ్యుడిగా కొనసాగుతానని రాజీనామా పత్రాన్ని మంగళవారం జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబుకు పంపించారు.

## ఈదురుగాలులతో అపార నష్టం

రాయికల్: రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని 32 గ్రామాల్లో సోమవారం అర్ధరాత్రి ఈదురుగాలులు తీవ్రంగా వీయడంతో మామిడిపంట నేల రాలింది. వరిపంట నేలకొరిగింది. ప్రభుత్వం స్పందించి మామిడి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. అంతేకాకుండా కురిసిన వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి పోవడంతో తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**ఈదురుగాలులకు విరిగిన విద్యుత్‌స్తంభాలు**

మల్లాపూర్: మండలంలోని చిట్టాపూర్‌లో ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు విరిగి పడిపోవడంతో విద్యుత్ ఘాతంతో గ్రామానికి చెందిన సంపతి ఆశాలుకు చెందిన రెండు గొర్రెలు మృతి చెందాయి. ప్రభుత్వ బాధితుడిని ఆదుకోవాలని ప్యాక్స్ చైర్మన్ మోహన్‌రెడ్డి కోరారు.

**విద్యుదాఘాతంతో పాడి గేదెలు మృతి**

బుగ్గారం: మండలంలోని చందయ్యపల్లెలో బియ్యాల చంద్రయ్య,చల్ల భూమక్క,గాదె లచ్చయ్య,చల్ల లచ్చయ్య అనే రైతులకు చెందిన నాలుగు పాడి గేదెలు విద్యుత్ షాక్‌తో మృత్యువాత పడ్డాయి. సోమవారం రాత్రి వీచిన భారీ ఈదురు గాలులకు ఎనగంటి మల్లేశం పొలం సమీపంలో విద్యుత్ వైర్లు తెగిపడి ఉన్నాయి. ఈ క్రమంలో పశువులు మేతకు తిరుగుతుండగా విద్యుత్ వైరు తగలడంతో నాలుగు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి.సమాచారం తెలుసుకున్న వెటర్నరీ,విద్యుత్ శాఖ అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. బాధితులను ఆదుకోవాలని పలువురు కోరారు.

**దరఖాస్తులు చేసుకోవాలి**

జగిత్యాల: ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారికి డిప్లొమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ రెండేళ్ల కోర్సుకు ఈనెల 25న ఎస్‌సీఈఆర్టీ కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహిస్తున్నట్లు డీఈవో రాము తెలిపారు. విద్యార్థులు ఈనెల 15లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**కాంట్రాక్ట్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం**

జగిత్యాల: జిల్లా పరిశ్రమల కేంద్రంలో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ల పోస్టుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యాదగిరి తెలిపారు. సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమల పనితీరును మెరుగుపర్చేందుకు, వేగవంతం చేసేందుకు ఉద్దేశించబడిందన్నారు. దీని కోసం జిల్లా కేంద్రంలో సంస్థాభివృద్ధి కోసం (ఈడీసీ) ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మే 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాల కోసం 86889 21546 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

**నేటి నుంచి రైల్వే గేటు మూసివేత**

ఇబ్రహీంపట్నం: మండలంలోని అమ్మక్కపేట శివారులోని రైల్వే గేటును బుధవారం నుంచి ఈ నెల 13 వరకు మూసివేస్తున్నట్లు రైల్వే ఇంజనీరింగ్ అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇబ్రహీంపట్నం నుంచి మెట్‌పల్లి వెళ్లే వాహనదారులు, మెట్‌పల్లి నుంచి ఇబ్రహీంపట్నంకు వచ్చే వాహనదారులు వయా గోధూర్ గుండా వెళ్లాలని పేర్కొన్నారు.

**నేడు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం**

జగిత్యాల: జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏబీ కన్వెన్షన్‌హాల్‌లో బుధవారం జరుగనున్నట్లు డీసీసీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. ముఖ్య అతిథిగా మాజీమంత్రి జీవన్‌రెడ్డి, పీసీసీ కో–ఆర్డినేటర్ వెంకటస్వామి హాజరవుతున్నారని, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.